ప్రజాశక్తి

గురువారం 20 జులై 2023 8 పేజీలు




ప్రకాశం బాపట్ల

వలస వెళ్లిన వాళ్లు వెనక్కి వచ్చేలా..

అభివృద్ధి చేస్తాం..



లోకేష్‌తో ఉగ్ర నరసింహారెడ్డి

- జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను జగన్ ప్రభుత్వం మోసం చేసింది
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్

ప్రజాశక్తి-పిసిపల్లి

కనిగిరి ప్రాంతంలో వ్యవసాయం దెబ్బతినడం వల్ల ఎక్కువ మంది ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్ళారని.. తాము అధికారంలోకి వచ్చాక వారందరూ వెనక్కి తిరిగి వచ్చేవిధంగా అభివృద్ధి చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. జగన్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం ▶ 2లో



లోకేష్ పాదయాత్రకు వచ్చిన జనం



వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి మల్లికగర్గ్

గిరిజనుడిపై దాడి కేసులో

నిందితులు అరెస్టు

ఎస్‌పి మల్లికగర్గ్ వెల్లడి

3లో

ఏసీబీకి చిక్కిన మహిళా ఎస్ఐ

- కానిస్టేబుల్ కూడా..
- లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు

3లో

పొంచిఉన్న నీటి ప్రమాదం

- సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల్లో అడుగుంటిన నీరు
- 10 రోజులు మాత్రమే నీటి సరఫరాకు అవకాశం

ప్రజాశక్తి-దర్శి

దర్శిలోని కురిచేడులో ఎన్ఎస్పి కాలువపై నిర్మించిన దర్శి, కనిగిరి సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు పూర్తిగా అడుగంటాయి. తాగునీటికోసం నీరు వదిలిస్తే 10 రోజులకు మాత్రమే సరిపోతాయి. గత ఏడాది 7 సార్లు సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు నింపడంతో గత ఏడాది జూలై నుంచి ఈ ఏడాది ఏప్రియల్ వరకూ తాగునీరు విడుదల చేశారు. ప్రస్తుతం సాగర్‌లో నీటి మట్టం 585 అడుగులు గరిష్టం కాగా ప్రస్తుతం 519.7 అడుగులు మాత్రమే ఉంది. సాగర్‌లో 520 అడుగుల నీటి మట్టం ఉంటే డెడ్



అడుగంటి దర్శి సమ్మర్ స్టోరేజి ట్యాంక్

స్టోరేజీగా పరిగణిస్తారు. దర్శి సమ్మర్ స్టోరేజీ ట్యాంకు గరిష్టంగా సముద్ర మట్టానికి 132 అడుగులు నీరు ఉండాల్సి ఉంది. ప్రస్తుతం 127.8 అడుగుల నీరు ఉందని సమ్మర్‌స్టోరేజీ ట్యాంక్ పర్యవేక్షిస్తున్న ఎఇ మధుసూధనరావు తెలిపారు. 127 అడుగుల కంటే తక్కువ ఉంటే నీటిని విడుదల చేయలేమని తెలిపారు. ప్రస్తుతం చెరువులో 4 అడుగులకు పైగా పూడిక ఉందన్నారు. ఈ సమ్మర్‌స్టోరేజీ ట్యాంకు ద్వారా దర్శి మండలంలోని దర్శితో పాటు 49 గ్రామాలు, ముండ్లమూరు మండలంలో 42 గ్రామాలు, పొదిలి మండలంలో 29 గ్రామాలకు నీరు సరఫరా చేస్తున్నట్లు ఎఇ మధుసూధనరావు తెలిపారు. అన్ని గ్రామాలకు నీటిని సరఫరా చేస్తే 10 రోజులలో సమ్మర్ స్టోరేజీ ట్యాంకులో నీరు అయిపోతుందని ఆయన తెలిపారు. జిల్లా కలెక్టరు తాగునీటి కోసం 5 టిఎంసిల నీటిని జిల్లాకు ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. 10 రోజులపాటు సాగర్ నీరు విడుదల చేస్తే 20 రోజుల పాటు నీటిని పంపింగ్ చేసుకోవచ్చునని తెలిపారు. 20 రోజులలో సుమారుగా 50 శాతం వరకు నీటిని నింపుకోవచ్చునని తెలిపారు. కనిగిరి సమ్మర్ స్టోరేజిలో కూడా పూర్తిగా నీరు అయిపోయినట్లు తెలిపారు. ప్రస్తుతం 15 మిలియన్ లీటర్లు ఉన్నాయని 10 నుంచి 15 రోజులు కనిగిరి పట్టణానికి నీటిని సరఫరా చేస్తామని కనిగిరి ఎఇ కోటేశ్వరరావు తెలిపారు.

వలస వెళ్లిన వాళ్లు వెనక్కి వచ్చేలా.. అభివృద్ధి చేస్తాం..

(మొదటిపేజీ తరువాయి)

చేసిందన్నారు. బుధవారం ఆయన పిసిపల్లి మండలంలోని పెదఅలవలపాడు వద్ద ఆయన క్యాంప్ సైట్ వద్ద మండల వాసులతో ముఖాముఖి మాట్లాడారు. టిడిపి అధికారంలోనికి వచ్చిన తరువాత ప్రకాశం జిల్లాలో పేపర్ మిల్లును ఏర్పాటు చేస్తామని, ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తామని తెలిపారు. రాయలసీమ కంటే ప్రకాశం జిల్లానే బాగా వెనుకబడి ఉందన్నారు. ఉపాధి అవకాశాల కోసం వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేసి మెట్టప్రాంతమైన కనిగిరి నియోజకవర్గానికి నీటిని అందించి సాగు, తాగునీటి సౌకర్యం కల్పిస్తామన్నారు. ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే విధంగా ఉద్యాన పంటలను పండించే విధంగా తమ ప్రభుత్వం హయాంలో రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. అశాస్త్రీయ విధానంతో జిల్లా విభజన జరిగిందన్నారు. టిడిపికి అభివృద్ధి, సంక్షేమం రెండు చక్రాలు లాంటివన్నారు. సైకో పాలన పోతేనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయన్నారు. ఫ్లోరైడ్ సమస్య పరిష్కారం కోసం వెలుగొండ నీటిని గ్రిడ్‌లు ఏర్పాటు చేసి పైప్‌లైన్ ద్వారా ఇంటింటికి సాగర్ నీటిని సరఫరా చేస్తామన్నారు. భూసార పరీక్షలు నిర్వహించి భూసారానికి అవసరమైన సూక్ష్మపోషకాలను అందజేస్తామన్నారు. ఈ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గంలో 2,37,000 మంది ఓటర్లు ఉండగా 60 వేల మంది వలస వెళ్ళారన్నారు.

లోకేష్ పాదయాత్రకు చింతంనేని సంఘీభావం

దెందులూరు మాజీ శాసనసభ్యులు చింతంనేని ప్రభాకర్ సెల్ఫీ విత్ లోకేష్ కోసం క్యూలో నిలబడిన లోకేష్ వద్దకు వెళ్లి ఆయనను ఆశ్చర్యపరిచారు. ఫోటో దిగేందుకు లోకేష్ పక్కన నిలబడినప్పుడు ప్రభాకర్‌ను లోకేష్ గమనించి.. 'అన్నా మీరు ఎప్పుడు వచ్చారు' అంటూ ఆత్మీయంగా పలుకరించారు. ఈ సందర్భంగా చింతంనేని ప్రభాకర్ మాట్లాడుతూ యువగళం పాదయాత్రకు సంఘీభావంగా 700 మందితో వచ్చామని తెలిపారు. లోకేష్‌తో ఫోటోలు దిగేందుకు సుమారు రెండు వేల మంది మహిళలు, పురుషులు క్యూలో నిలబడి ఫొటో దిగారు.

ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వేమూరి రామయ్య, పువ్వాడి బోస్, పువ్వాడి జగదీష్, ఏనుగంటి నాగేంద్ర, కరణం తిరుపతిరావు, వేమయ్య, ఉండేల పిచ్చిరెడ్డి, కరణం వెంకటేశ్వర్లు, కడప ఓబుల్‌రెడ్డి, కశిరెడ్డి హనుమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బావను హతమార్చిన బావమరిది

ప్రజాశక్తి - టంగుటూరు.

కుటుంబ కలహాల నేపథ్యంలో బావను బావమరిది కత్తితో పొడిచి చంపిన ఘటన మండలపరిధిలోని కందులూరు గ్రామంలో బుధవారం రాత్రి జరిగింది. గ్రామస్తుల వివరాల ప్రకారం... పసుమర్తి ఆశీర్వాదం (27), గొల్లపూడి నాని బావ, బావ మరుదులు. ఆశీర్వాదం దంపతులు పనుల నిమిత్తం హైదరాబాదు వెళ్లారు. ఇటీవల కుటుంబ కలహాల నేపథ్యంలో ఆశీర్వాదం తన భార్య అఖిలపై చేయి చేసుకున్నాడు. ఈ విషయమై బుధవారం రాత్రి ఇరు కుటుంబాల మధ్య తీవ్ర వాదోపవాదాలు జరిగాయి. సహనం కోల్పోయిన నాని ఆశీర్వాదాన్ని కత్తితో పొడిచాడు. దీంతో ఆశీర్వాదం తీవ్రంగా గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతిచెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు : అన్నా

ప్రజాశక్తి- కంభం రూరల్

గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల ఇంటి వద్దకే సేవలు అందిస్తున్నట్లు గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు తెలిపారు. మండల పరిధిలోని పెద్ద నల్ల కాలువ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజల సమస్యలు తమ గ్రామాల పరిధిలోనే పరిష్కారం అవు తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు పాల్గొన్నారు.

మూతపడిన దుకాణాలు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలో తూనికలు-కొలతల ఇన్‌స్పెక్టర్ షేక్ రియాజ్ అహ్మద్, పొదిలి ఇన్‌స్పెక్టర్ షేక్ మోసిన్ తమ సిబ్బందితో బుధవారం పలు దుకాణాలపై దాడులు నిర్వహించారు. తూనికలు-కొలతల శాఖ అధికారులు దాడులు నిర్వహిస్తున్నట్లు తెలుసుకున్న పలువురు యజమానులు తమ దుకాణాలను మూత వేశారు.

లోకేష్ చెప్పేవన్నీ అబద్ధాలే

వరికూటి అశోక్‌బాబు

ప్రజాశక్తి-పొన్నలూరు

యువగళం పేరుతో నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర అంతా మాయ అని వైసిపి కొండపి నియోజక ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అశోక్‌బాబు మాట్లాడారు. పాదయాత్ర సందర్భంగా లోకేష్ చెప్పే మాటలన్నీ మోసపూరితమైనవమని, ప్రజలు నమ్మవద్దన్నారు. పాదయాత్ర పగటి పూట నిర్వహిస్తే ప్రజల సమస్యలు తెసుకోవచ్చునని తెలిపారు. లోకేష్ సాయంత్రం 4గంటల నుంచి6 గంటలకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇలాగైతే ప్రజల సమస్యలు ఎలా తెలుసుకుంటారని ప్రశ్నించారు. జగన్మోహన్‌రెడ్డిని సైకో అనడం లోకేష్‌కు మతిలేక పోవడమేనన్నారు. అభివృద్ధి అంటే సిమెంటు రోడ్లు వేయడం



మాట్లాడుతున్న అశోక్‌బాబు

కాదన్నారు. సచివాలయాల ద్వారా ప్రజల సమస్యలను పరిష్కరిస్తుంటే అది అభివృద్ధి కాదా అని ఆయన ప్రశ్నించారు. టిడిపి ప్రభుత్వం జన్మభూమి కమిటీల పేరిట దోచుకున్నట్లు తెలిపారు. కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోల బాలవీరాంజనేయస్వామి 15వేల మరుగుదొడ్లు నిర్మించకుండా బిల్లులు స్వాహా చేసినట్లు తెలిపారు. సంగమేశ్వర ప్రాజెక్టును త్వరనే పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పి.వెంకటేశ్వరరెడ్డి, జడ్‌పిటిసి డి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గిరిజనుడిపై దాడి కేసులో నిందితులు అరెస్టు

- పరారీలో ప్రధాన నిందితుడు
- ఎస్‌పి మల్లికగర్గ్ వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఒంగోలు శివార్లలో గిరిజన యువకుడిని చితకబాది.. మూత్రం తాగించిన నిందితులను బుధవారం తాలూకా పోలీసులు అరెస్టు చేశారు. మొత్తం తొమ్మిది మందిలో ముగ్గురిని అరెస్టు చేయగా.. మరో ముగ్గురు బాలురు. ప్రధాన నిందితుడితో పాటు మరో ఇద్దరు పరారీలో ఉన్నారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను ఎస్‌పి మల్లికగర్గ్ బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఘటన వివరాలు పరిశీలిస్తే...

గిరిజన యువకుడు నవీన్, అంజి పలు దొంగతనాల కేసుల్లో నిందితులు. వీరికి పాత గొడవలు ఉన్నాయి. పాత గొడవల నేపథ్యంలో కేసులో ప్రధాన నిందితుడు అంజి గత నెల 19న ఒంగోలు శివారులో పథకం ప్రకారం నవీన్‌ను, అతని సోదరుడు రాజాను మద్యం తాగుదాం రమ్మంటూ ఇంటి నుంచి తీసుకుపోయారు. అక్కడ అంజి స్నేహితులు కొందరు కలిశారు. రాత్రి 9 గంటల సమయంలో పూటుగా మద్యం తాగారు. పాత గొడవల వ్యవహారం చర్చకు వచ్చింది. మాటామాటా పెరిగింది. నవీన్, అతని సోదరుడు రాజాపై అంజి, అతని స్నేహితులు దాడి చేశారు. రాజా కొద్దిపాటి గాయాలతో తప్పించుకొని ఇంటికి వెళ్లి.. అనంతరం జిజిహెచ్ ఆసుపత్రిలో చేరాడు. నవీన్‌ను అంజి, అతని స్నేహితులు కర్రలు, రాళ్లతో చితకబాదారు. వదిలేయాలంటూ కాళ్లావేళ్లా పడ్డా కనికరించలేదు. అంతటితో ఆగకుండా అంజి నవీన్ నోట్లోనూ, తలపైనా మూత్రం పోశారు. కాళ్లతో తన్నారు. రాళ్లతోనూ కొట్టారు. నవీన్ శరీరమంతా రక్తంతో తడిచిపోయింది. ఈ ఘటనను మొత్తాన్ని తమ సెల్‌ఫోన్లలో నిందితులు వీడియో తీశారు. వినడానికి వీల్లేని భాషలో బూతులు తిడుతూ వికృతంగా వ్యవహరించారు. ఇంకా కొడితే చనిపోతాడని వదిలేసి పోయారు. నవీన్ అక్కడ నుంచి తప్పించుకుని పొగాకు కూలీల సాయంతో ఇంటికి చేరారు. కుటుంబసభ్యులు అతన్ని ఆసుపత్రిలో చేర్పించారు. మరుసటి రోజున తాలూకా పోలీసులకు ఫిర్యాదు కూడా చేశారు. అయితే పోలీసులు ఈ కేసును పెద్దగా పట్టించుకోలేదు. మంగళవారం నాడు నిందితులు తీసిన వీడియో లీకైంది. దీంతో పోలీసులు అప్రమత్తమై కేసుపై దృష్టి సారించారు. నిందితులను అరెస్టు చేశారు. పాత దొంగతనాల కేసుల్లో పేచీలతో పాటు ఓ బాలిక వ్యవహారంలోనూ వీరి మధ్య విభేదాలున్నట్లు పోలీసులు చెప్పారు. ఈ ఘటనలో ఆ బాలిక అన్న, అతని స్నేహితులు కూడా భాగస్వాములయ్యారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో రాయపాటి అభిలాష్, అప్పనబోయిన జయశంకర్, షేక్ సాహిద్‌గఫూర్ ఉన్నారు. ప్రధాన నిందితుడు మన్నం రామాంజనేయులు అలియాస్ అంజి, చాపల ప్రభు, ఏకాంబరం నరేంద్ర పరారీలో ఉన్నాడు. నిందితుడిపై వివిధ పోలీసుస్టేషన్లలో 18 కేసులున్నాయి. పాత నేరస్తుడుగా పోలీసు రికార్డుల్లో ఉన్నాడు. ఇక బాధితుడిపైనా 28 కేసులున్నాయి.

రైతాంగానికి పెద్ద పీట : మంత్రి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం



సచివాలయ భవనం ప్రారంభిస్తున్న మంత్రి సురేష్

రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి పెద్దపీట వేస్తుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిములపు సురేష్ తెలిపారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయ సము దాయంలో రూ.66 లక్షలతో నిర్మించిన వైఎస్ఆర్ అగ్రిటెక్ ల్యాబ్, రూ.25 లక్షలతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం, రూ.50 లక్షలతో నిర్మించిన యర్రగొండపాలెం – 3 సచివాలయ భవనాలను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఏ రాష్ట్ర చేయని విధంగా ఇక్కడి రైతులకు, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యతనిస్తూ వారి ఎదుగుదలకు దోహద పడు తుందన్నారు. 2022–23 ఆర్థిక సంవత్సరంలో రూ.187 కోట్ల విలువైన సుమారు 7 లక్షల క్వింటాళ్ల నాణ్యమైన సబ్సిడీతో కూడిన పంట విత్తనాలను సుమారు 12 లక్షల మంది రైతులకు ప్రభుత్వం పంపిణీ చేసినట్లు తెలిపారు. అనంతరం రైతులకు స్ప్రింక్లర్లు, డ్రిప్ పరికరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్‌గౌడ్, జడ్‌పిటిసి చేదూరి విజయ భాస్కర్, జిల్లా పరిషత్ కోఆప్షన్ మెంబర్ సయ్యద్ షాబార్ బాషా, సర్పంచులు రామావత్ అరుణా బాయి, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, డిఎల్‌డిఒ సాయికుమార్, తహశీల్దార్ రవీంద్రారెడ్డి,ఎంపిడిఒ నాగేంద్ర ప్రసాద్, ఇఒఆర్‌డి ఈదుల రాజశేఖర్‌రెడ్డి, ఎడిఒ నీరజ, వైసిపి నాయకులు గోపు వెంకటరెడ్డి, నర్రెడ్డి వెంకటరెడ్డి.పాల్గొన్నారు.

ఏసీబీకి చిక్కిన మహిళా ఎస్‌ఐ

- కానిస్టేబుల్ కూడా..
- లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు

ప్రజాశక్తి-కొనకనమిట్ల



ఏసీబీకి చిక్కిన ఎస్ఐ దీపిక

ఎఫ్ఐఆర్‌లో పేర్లు తొలగించేందుకు లంచంతీసుకుంటుండగా కొనకనమిట్ల ఎస్‌ఐ, ఓ కానిస్టేబుల్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. మండల పరిధిలోని కాట్రగుంట గ్రామంలో భార్యభర్తల ఘర్షణ కేసులో గెల్లి చిన్నవెన్నయ్య, గెల్లి కేశవులు, మాచర్ల, గొట్టెముక్కుల నరసింహారావు పేర్లను ఎఫ్ఐఆర్‌లో నమోదు చేశారు. గెల్లి కేశవులు, మాచర్ల, గొట్టెముక్కుల నరసింహారావు పేర్లను తొలగిం చాలంటే రూ.60 వేలు ఇవ్వాలని ఎస్ఐ దీపికా డిమాండ్ చేశారు. అయితే రూ.45 వేలకు ఒప్పందం చేసుకున్నారు. దీంతో బాధితుడు గొట్టిముక్కల నరసింహారావు ఎసిబి అధికారులను ఆశ్రయించారు. బుధవారం దొనకొండ అడ్డరోడ్డు సమీపంలో రూ.45 వేలు ఎస్ఐ కె.దీపిక, కానిస్టేబుల్ జి.నరసింహా రావుకు లంచంగా ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎస్ఐ కె.దీపిక, కానిస్టేబుల్ నరసింహారావును అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచనున్నట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఒంగోలు ఎసిబి డిఎస్‌పి వి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సిఐలు అప్పర్ల, సిహెచ్.శేషు, ఐవివి.శ్రీనివాసులు, ఎసిబి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని ఖండించండి : ఎస్‌ఎఫ్‌ఐ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్



నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు అడిగితే నాయ కులను అరెస్టు చేస్తారా, రాష్ట్ర ప్రభుత్వ వింత వైఖరిని ఖండించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సిహెచ్.వినోద్ డిమాండ్ చేశారు. ఇంటర్ బోర్డు కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపునివ్వగా ముందు రోజు నుంచే ఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్టులు చేయడం, నోటీసుల జారీని ఖండిస్తూ ఒంగోలు రంగా రాయుడు చెరువు వద్ద ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వినోద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్ మీడియట్ కాలేజీల్లో ఉచితంగా ఇచ్చే పాఠ్యపుస్తకాలను ఈ సంవత్సరం నుంచి నిలిపివేసి విద్యార్థులే వాటిని కొనుక్కోవాలి చెప్పినట్లు తెలిపారు. ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ గత కొన్ని రోజులుగా విద్యార్థులు వివిధ రూపాల్లో రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఈనెల 19న ఇంటర్ విద్యామండలి కార్యాలయం వద్ద అధికారులకు వినతిపత్రం ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ నిర్ణయించినట్లు తెలిపారు. దీంతో ఎక్కడికక్కడ నాయకత్వాన్ని, విద్యార్థులను పోలీసులు అరెస్టులు చేసి, నోటీసులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అవుతుందన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి కె.రమాదేవి మాట్లాడుతూ విజయవాడలో అరెస్ట్ చేసిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకత్వాన్ని వెంటనే విడుదల చేయాలని కోరారు. ఎస్ఎఫ్ఐ నిరసన ఐద్వా జిల్లా అధ్యక్షులు ఎస్‌డి. షమ్మి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఒంగోలు నగర అధ్యక్ష ,కార్యదర్శులు శశాంత్, హేమంత్ నాయకులు వీరాస్వామి పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఐద్వా నాయకులు

పోరు యాత్రను జయప్రదం చేయాలి : ఐద్వా

ప్రజాశక్తి -సంతనూతలపాడు

మద్యం, మత్తు పదార్థాలను నిషేధించాలని, మహిళలపై హింసను అరికట్టాలని కోరుతూ ఈనెల 28 నుంచి ఆగస్టు 9 వరకూ నిర్వహిస్తున్న మహిళల పోరుయాత్ర జయప్రదం చేయాలని ఐద్వా సంతనూతలపాడు మండల కార్యదర్శి నెరసుల మాలతి కోరారు. పోరుయాత్రకు సంబం ధించిన కరపత్రాలను స్థానిక శాంతినగర్ లో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాలతి మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలో మహిళలపై హింస రోజురోజుకు పెరిగిపోతోందన్నారు. మనువాద భావజాలాన్ని పాలకులు అను సరిస్తున్నందున ఇలాంటి దురాగతాలు రోజురోజుకి పెచ్చరిల్లి పోతు న్నాయన్నారు. మహిళలపై దాడులను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో టి. మౌనిక ,టి. అరుణ,టి. స్రవంతి, టి. గీత, తదితరులు పాల్గొన్నారు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు మండలం అనంతవరం పంచా యతీ పరిధిలోని తాళ్లపాలెం గ్రామంలో కోడిపందేలు నిర్వహిస్తున్న ఐదుగురు జూదరులను బుధవారం అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.13,100 నగదు, మూడు కోడి పుంజులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ ఎస్ఐ ఖాదర్‌బాషా తెలిపారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది దండేల రవి కుమార్, అనిల్ పాల్గొన్నారు.

బంగారు గొలుసు చోరీ

ప్రజాశక్తి-టంగుటూరు

నడిచి వెళ్తున్న మహిళ మెడలోని బంగారు గొలుసును గుర్తుతెలియని వ్యక్తి లాక్కెళ్లాడు. ఈ ఘటన స్థానిక ఆలకూరపాడు రోడ్డులోని ఓ ప్రైవేట్ స్కూల్ సమీపంలో చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం... టంగుటూరుకు చెందిన మహిళ మంగళవారం సాయంత్రం ఆలకూరపాడు రోడ్డులోని ప్రైవేట్ స్కూల్‌కు వెళ్లి తిరిగి వస్తుంది.అదే సమయంలో వెనుక నుంచి బైకుపై వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి ఆమె మెడలోని 24 గ్రాములు బంగారు గొలుసును లాక్కొని పరారీ అయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు కోటిరెడ్డి విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని గుర్రపడియ గ్రామానికి చెందిన మాజీ సర్పంచి మారెడ్డి కోటిరెడ్డి విగ్రహాన్ని గురువారం ఆవిష్కరించనున్నట్లు కొండపి జడ్‌పిటిసి మరియు స్త్రీ శిశు సంక్షేమ సంఘం చైర్మన్ మారెడ్డి అరుణ వెంకటాద్రి రెడ్డి తెలిపారు. విగ్రహ ఆవిష్కరణకు బాలినేని ప్రణీత్ రెడ్డి, బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, వైసిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు, వైవి. భద్రారెడ్డి, డాక్టర్ ఎం. రామకృష్ణారెడ్డి హాజరు కానున్నట్లు ఆమె తెలిపారు.

డ్వాక్రా సభ్యులతో సమావేశం

ప్రజాశక్తి-కొండపి

డ్వాక్రా సంఘాలను బలోపేతం చేయాలని చేయూత డిపిఎం సనీత తెలిపారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గ్రామాల సంఘాల సభ్యులతో బుధవారం సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు తీసుకున్న ఋణాలు సక్రమంగా తిరిగి చెల్లించడం, స్త్రీ నిధి ఉన్నతి, సిఐఎఫ్ , బ్యాంకు లింకేజీ రుణాల రికవరీని పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం గంట శ్రీనివాసరావు, ఎస్ఎస్ మేనేజర్ శ్రీనివాసులు, ఎపిఎంలు, సిసిఎస్‌లు, విఒఎలు తదితరులు పాల్గొన్నారు.

చెన్నారెడ్డి కోటమ్మకు నివాళి

ప్రజాశక్తి-జరుగుమల్లి

మండల పరిధిలోని కామేపల్లి అగ్రహారంలో చెన్నారెడ్డి కోటమ్మ దశదిన కర్మ బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, మాజీ జడ్‌పిటిసి దామచర్ల పూర్ణచంద్రరావు పాల్గొని కోటమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి గ్రామ మాజీ సర్పంచులు ఏలూరి రాంబాబు, ఘంటా చిరంజీవి, రావూరి సుబ్బారావు, మల్లెల హరిబాబు, రావూరి హను మంతరావు, రావూరి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విఓఎలతో సమావేశం

ప్రజాశక్తి-పెద్ద దోర్నాల

పెద్ద దోర్నాలలోని మండల సమాఖ్య కార్యాలయంలో విఓఎలతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి యర్రగొండపాలెం ఏరియా కో ఆర్డినేటర్ కె.లక్ష్మీ ఒడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా డిపిఎం దేవిడ్ మాట్లాడుతూ రుణాల రికవరీలో కొన్ని గ్రామ సంఘాలు వెనుక బడినట్లు తెలిపారు. రుణాల రికవరీకి విఓఎలు అధిక ప్రాధాన్యత ఇచ్చి 15 రోజులలో ఎన్‌పిఎ రికవరీలో ప్రగతిని పెంచాలన్నారు. ఈ సమావేశంలో ఎపిఎం పోలయ్య, ఎల్‌హెచ్ బాలసుబ్రమణ్యం, మేనేజర్ ఎ. వీరారెడ్డి, సిసిలు, అకౌంటెంట్, విఓఎలు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదంలో మృతిచెందినవారు

ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు

ఇద్దరు వ్యక్తులు మృతి

ప్రజాశక్తి-మేదరమెట్ల

మేదరమెట్లలో అద్దంకి ఫ్లై ఓవర్, మరియు తమ్మవరం ఫ్లైఓవర్ మధ్యలో ఆగి ఉన్న లారీని ఒంగోలు వైపు వెళ్తున్న కారు ఢీ కొనటంతో కారులోని ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మతి చెందారు. మతి చెందినవారు నాగులూరి వెంకటేశ్వర్లు(68) గాజుల రమేష్. వెంకటేశ్వర్లు నెల్లూరు జిల్లా రామకోట నగరికి చెందిన వ్యక్తిగాను, రమేష్ కడప జిల్లా రైల్వే కోడూరుకు చెందిన వ్యక్తిగాను గుర్తించారు. కారును అదుపు చేయలేకనే ఆగి ఉన్న లారీని ఢీకొన్నందువల్ల ఇద్దరూ మృతి చెందారని స్థానిక ఎస్ఐ తెలిపారు. సంఘటన స్థలాన్ని అద్దంకి రూరల్ సీఐ ఆర్ ఉమేష్, మేదరమెట్ల ఎస్ఐ పి నాగశివారెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలికలకు సైకిళ్ల పంపిణీ

ప్రజాశక్తి-మేదరమెట్ల

మండలంలోని తిమ్మనపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు రోటరీ క్లబ్ వారి సహాయ సహకారాలతో ఆరు, ఏడు తరగతులు చదువుతున్న బాలికలకు 18 సైకళ్లను వైసిపి ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య చేతుల మీదుగా బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రుల ఆశలకు, ఆశయాలకు అనుగుణంగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు అన్నం శ్రీనాథ్ రెడ్డి, సొసైటీ సభ్యులు, గ్రామ సర్పంచ్ సాదినేని లక్ష్మికుమారి శ్రీనివాస్, ఎర్రబాలెం సర్పంచ్ నాగరాజ్ లతోపాటు స్కూలు ప్రధానోపాధ్యాయులు జె శ్రీనివాసరావు, సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నిర్మాణ పనుల పరిశీలన

ప్రజాశక్తి-వేటపాలెం: మండలం కొత్తపేట పంచాయితీ పరిధిలో 40 లక్షల రూపాయల వ్యయంతో కొత్తపేట సచివాలయం-1 నిర్మాణ పనులను ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని స్థానిక అధికారులను ఆదేశించారు. చిన్నచిన్న సమస్యలు ఏమైనా ఉంటే సమన్వయంగా పరిష్కరించుకోని ముందుకు పోవాలని సూచించారు. అదే ప్రాంగణంలో రూ.15 లక్షల వ్యయంతో జరుగుతున్న పంచాయతీరాజ్ ఆఫీస్‌లో మరమ్మతుల బిల్డింగ్ పనులను పరిశీలించి అధికారులకు మార్పులు చేర్పులు గురించి చర్చించారు. వనరులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. కాబట్టి పనులలో వేగం పెంచాలని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఈ శేషగిరిరావు, పిఐయుడిఈ రాజన్ బాబు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, శర్మ, జంగిలి రామారావు పాల్గొన్నారు.

పంటల మార్పిడితో తెగుళ్లు అరికట్టవచ్చు

ప్రజాశక్తి-చీరాల: పంట పొలాలలో వ్యవసాయం చేసే రైతులు ఒకే పంటను వరుసగా వేయకుండా పంటల మార్పిడి జరగాలని, తద్వారా తెగుళ్ల అరికట్టేందుకు సాధ్యమవుతుందని జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జెన్నెమ్మ అన్నారు. బుధవారం మండలంలోని కావూరివారిపాలెం పంచాయతీలో పూల రైతులు సాగు చేస్తున్న మల్లె తోటలను శాస్త్రవేత్త, జిల్లా ఉద్యానవన శాఖ అధికారులు, చీరాల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్లెపూల తోటలు తెగుళ్ల బారినపడి దెబ్బతిని పోతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. ఈ తరుణంలో పంట పొలాలలో శాస్త్రవేత్తలతో కలిసి పరిశీలించేందుకు మండలంలో పర్యటించామన్నారు. మల్లెతోటలను సాగు చేసే రైతులు ఎప్పుడూ ఒకే పంట వేయకూడదని అన్నారు. పంట మార్పిడి చేయలన్నారు. ఎండిన కొమ్మలను కత్తిరించి, మొక్కలు నాటేటప్పుడు మొదట్లో కొంచెం ఎర్రమట్టి వేయాలని అన్నారు. శిలీంద్ర నాశని మందులను కూడా వాడాలని అన్నారు. రామేశ్వరం నుంచి వచ్చే మొక్కలు సరిగా పనిచేయటం లేదు అని రైతులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లగా కడియం నుంచి మొక్కలు తెప్పిస్తామని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చీరాల సీనియర్ శాస్త్రవేత్త ఓబయ్య, డివిజన్ హెచ్ఓ అలేఖ్య, మరియు అర్బికే అధికారి ఏమేలియా, రైతులు పాల్గొన్నారు.

యువగళం పాదయాత్రను జయప్రదం చేయండి

పంగులూరు మండల టిడిపి నాయకులతో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-పంగులూరు

తెలుగుదేశం పార్టీ యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఈ నెలాఖరులో అద్దంకి నియోజక వర్గంలో జరగనున్న నేపథ్యంలో పాదయాత్రను జయప్రదం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, అద్దంకి శాసన సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు గొట్టిపాటి రవి కుమార్ కోరారు. లోకేష్ పాదయాత్ర ఏర్పాట్లపై బుధవారం పంగులూరు మండల తెలుగుదేశం పార్టీ నేతలతో జొన్న తాళిలోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పాదయాత్రకు సంబంధించిన ఏర్పాట్లు, బహిరంగ సభ నిర్వహణ విషయాలపై చర్చించారు. ప్రతిఒక్కరూ ప్రతిష్టాత్మకంగా సాగుతున్న లోకేష్ యువగళం పాదయాత్రను విజయవంతం చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒంగోలులో మహానాడు నిర్వహణకు అధికార పార్టీ నుంచి ఎన్ని ఆటంకాలు ఎదురైనా, పార్టీ పెద్దలు అడిగిందే తడువుగా ఒంగోలు



పంగులూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులతో మాట్లాడుతున్న అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి

నియోజకవర్గంలోని మండువవారి పాలెం గ్రామ రైతులు ముందుకు వచ్చి తమ 140 ఎకరాల పొలాల్లో మహానాడు నిర్వహణకు అంగీకారం తెలిపారని, అంతేకాకుండా తమ వ్యవసాయ భూమిని చదును చేసి ఇచ్చి చరిత్రలో నిలిచి పోయారని, చంద్రబాబు నాయుడు సైతం రైతులతో ప్రత్యేకంగా భేటీ అయి కృతజ్ఞతలు తెలిపారని గుర్తు చేశారు. అదేవిధంగా రాష్ట్ర రాజధాని కోసం తమ భూములను ప్రభుత్వానికి ఇచ్చిన రైతులు న్యాయం చేయాలని కోరుతూ చేపట్టిన 'న్యాయస్థానం నుంచి దేవస్థానం' పాదయాత్ర ఏ విధంగా విజయవంతం అయ్యిందో రాష్ట్ర, దేశ వ్యాప్తంగా ప్రజలు చూశారన్నారు. అదే స్ఫూర్తితో, రెట్టింపు ఉత్సాహంతో నియోజకవర్గంలో జరిగే పాదయాత్ర, బహిరంగ సభను చిత్తూరు, కర్నూలు, కడప, నెల్లూరు, జిల్లాల కంటే అద్దంకి నియోజకవర్గంలో నారా లోకేష్ యువగళం పాదయాత్ర నభూతో నభవిష్యత్ అన్న రీతిలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా జరగని రీతిలో అద్దంకి జరుపుకుందామని అన్నారు. అద్దంకి నియోజకవర్గంలో ప్రతిఒక్కరూ పాదయాత్ర తమదిగా భావించి, గ్రామాల్లోని నేతలు కార్యకర్తలు అందరూ సమన్వయం చేసుకుని, కలిసికట్టుగా నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేద్దామని ఎమ్మెల్యే గొట్టిపాటి అన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్షుడు రావూరి రమేష్ బాబు, పార్టీ మండల మాజీ అధ్యక్షులు కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదరికం లేని సమాజ స్థాపనే లక్ష్యం

ప్రజాశక్తి-సంతమాగులూరు

పేదరికం లేని సమాజ స్థాపనే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని రాష్ట్ర శాప్ నెట్ కార్పొరేషన్ చైర్మన్ అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య తెలిపారు. బుధవారం మండలంలోని వెల్లలచెరువు, సజ్జాపురం గ్రామాలలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ, పేద ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో పేదలకు అనేక రకాల సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. ఇప్పటికైనా అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారికి, జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వారికి సంక్షేమ పథకాలు అందజేస్తామని అన్నారు. ముందుగా ఆయా గ్రామాలలో కృష్ణ చైతన్యకు గ్రామాలలోని నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వై ఎలమంద, ఎంపీడీవో జీ లక్ష్మీదేవి, తహశీల్దారు టీ ప్రశాంతి, ఈఓఆర్‌డి బ్రహ్మనాయుడు, నాయకులు చింతా రామారావు, చింతా శ్రీధర్, అట్లా పెద్ద వెంకటరెడ్డి, ఓరుగంటి కోటిరెడ్డి, సన్నెబోయిన గురుయాదవ్, ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

వేటపాలెం: జగనన్న సురక్ష కార్యక్రమంలో ప్రజా సమస్యలు సంపూర్ణంగా పరిష్కరిస్తామని వైసిపి చీరాల ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబు తెలిపారు. బుధవారం ఆయన వేటపాలెం మండల పరిధిలోని దేశాయిపేట-2, వేటపాలెం-3 సచివాలయాలలో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా తక్షణమే పరిష్కరించనున్నట్లు తెలిపారు. జగనన్న అధికారం చేపట్టినాక 95 శాతం పేదలందరికీ పథకాలను అమలు చేశారని అన్నారు. ఇంకా ఎవరికైనా ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. ముందుగా ఆయా సచివాలయల సిబ్బంది, ద్వితీయ శ్రేణి వైసిపి





సంతమాగులూరు మండలంలో బాచిన కృష్ణచైతన్య, వేటపాలెం మండలంలో కరణం వెంకటేష్ సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

నాయకులు వెంకటేష్ బాబుకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఫిషరీస్ ఏడి కృష్ణకిషోర్ సాంఘిక సంక్షేమ శాఖ డిడి, వేటపాలెం మండల స్పెషల్ ఆఫీసర్ రాజాదెబోరా, ఎంపీడీవో నేతాజీ, తహశీల్దారు అశోక్‌వర్ధన్, ఏపీఎం బోదాటి శ్రీనివాసరావు, ఏపీఓ వి సుధారాణి, రామన్నపేట ఉప సర్పంచి దంతం వెంకట సుబ్బారావు, నాయకులు మున్నంగి అరుణ్ కుమార్, అందే కృష్ణ, సామెల్, ఖాదర్ కజ్జి పాల్గొన్నారు.

అద్దంకి: పట్టణంలోని కట్టకిందపాలెం వార్డు సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాప్ నెట్ ఛైర్మన్, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అన్ని విధాలుగా ఉపయోగపడే పథకాలను ప్రవేశపెట్టిందని, ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అవసరమైన కుటుంబాలకు ఉచితంగా వారికి అవసరమైన సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలం అధికారులు, మున్సిపల్ ఛైర్ పర్సన్, వై చైర్మన్‌లు, జెసిఎస్ మండల ఇంచార్జి, వార్డు కౌన్సిలర్స్, వార్డు ఇన్‌ఛార్జులు, సచివాలయం కన్వీనర్లు, వివిధ హోదాలలో ఉన్న వైసీపీ నాయకులు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రేపల్లె: 'జగనన్న సురక్ష' పథకం కింద అవసరమైన ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా పొందాలని తహశీల్దారు మల్లికార్జునరావు తెలిపారు. మండలంలోని పోటుమెరక గ్రామంలోని సచివాలయంలో మంగళవారం ప్రారంభించిన జగనన్న సురక్ష పథకంలో భాగంగా తహశీల్దారు మల్లికార్జునరావు పాల్గొని టోకన్ల ఆధారంగా లబ్ధిదారులకు 804 వివిధ ధ్రువపత్రాలు అందజేశారు. జగనన్న సురక్ష శిబిరాలు ఏర్పాటు చేసిన అన్ని కేంద్రాలలో ఆధార్ అప్డేట్ సెంటర్, మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సేవలను అందిస్తున్నామని తెలిపారు. సచివాలయ శిబిరాలలో ఏర్పాటు చేసిన స్పందన కౌంటర్, హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్ డెస్కుల ద్వారా అన్ని రకాల సేవలను అందిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కాగితాల హనుమప్రసాద్ తహశీల్దారు మల్లికార్జునరావు, ఈఓపిఆర్‌డి మల్లికార్జునరావు, పంచాయతీ కార్యదర్శి, సచివాలయ ఉద్యోగులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పర్చూరు: పర్చూరు మండలంలోని పర్చూరు-3 మరియు ఇనగల్లు గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. పర్చూరులో ప్రత్యేక అధికారి కెవి శ్రీనివాసరావు, ఎంపిడిఓ వి ప్రద్యుమ్న కుమార్, డిప్యూటీ తహశీల్దారు ఎల్ నాగలక్ష్మి, గ్రామ సర్పంచ్ మల్లా అంజమ్మ, గ్రామ కార్యదర్శులు, వాలంటీర్లు పాల్గొన్నారు. పర్చూరు మండలంలోని ఇనగల్లులో ప్రత్యేకాధికారి కెవి శ్రీనివాసరావు, తహశీల్దారు కె సంధ్యశ్రీ, విస్తరణాధికారి షేక్ గౌస్‌మొహిద్దీన్, సర్పంచ్ నరిశెట్టి విపిన్‌బాబు, ముప్పాళ్ల రాఘవయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. పర్చూరులో 870 మందికి, ఇనగల్లులో 723 మందికి సర్టిఫికెట్లు అందజేశారు.

వ్యవసాయానికి 9 గంటలు ఉచిత విద్యుత్: ఈఈ

ప్రజాశక్తి-పంగులూరు

వ్యవసాయానికి పగలు 9 గంటలు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నల్లూరి మస్తాన్ రావు తెలిపారు. పంగులూరులో బుధవారం సాయంత్రం మండల స్థాయి సబ్ స్టేషన్ అడ్వైజరీ కమిటీ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా మస్తాన్‌రావు మాట్లాడుతూ, వ్యవసాయానికి కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు బిగించి, కొత్త కనెక్షన్లు ఇస్తున్నామని తెలిపారు. రైతులందరికీ అవసరమైన సమయంలో విద్యుత్తును అందిస్తున్నట్లు తెలిపారు. సచివాలయ పరిధిలో ఉన్న పనులను గ్రామ పంచాయతీ నగదు సర్దుబాటు చేయాలని అన్నారు. జగనన్న లేఔట్లలో సొంత స్థలాల్లో గృహ నిర్మాణాలు చేస్తున్న లబ్ధిదారులు డిపాజిట్ లేని విద్యుత్ కనెక్షన్లను ఉచితంగా ఇస్తున్నట్లు తెలియజేశారు. వ్యవసాయానికి 70 విద్యుత్ కనెక్షన్లు మంజూరు అయ్యాయని, వాటిలో 19 మంది వినియోగదారులు నగదు చెల్లించారని, 51 మంది వినియోగదారులు నగదు చెల్లించలేదని, ఒక నెలలో నగదు డిపాజిట్ చేయించి అందరికీ విద్యుత్ కనెక్షన్లు అందిస్తామని తెలియజేశారు. పెండింగ్లో ఉన్న 70 కనెక్షన్లను కూడా త్వరగా ఎస్టిమేషన్ వేసి విద్యుత్ కనెక్షన్లు అందిస్తామని తెలియజేశారు. కరెంటు తీగలు జారి కిందకి వేలాడటం వలన ఒకదానికొకటి కలిసి వీధి దీపాలు కాలిపోతున్నాయని కల్లంవారిపాలెం, మల్లవరం, అలవలపాడు సర్పంచులు ఇంజనీరుకు తెలిపారు. అదేవిధంగా కొప్పెరపాడు జగనన్న కాలనీలో విద్యుత్ లైన్లు లేనందువలన ఇండ్ల నిర్మాణం చేసే లబ్ధిదారులు ముందుకు రావడంలేదని ఎంపీటీసీ తెలిపారు. సమస్యలన్నిటినీ వచ్చే సమావేశం లోపు పరిష్కరిస్తామని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో విద్యుత్ ఏఇ ఆంజనేయులు, ఇతర అధికారులతో పాటు మండల స్థాయి అబ్జర్వరీ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గిరిజన యువకుడిపై యూరిన్ పోసిన వారిని శిక్షించాలి: కెవిపిఎస్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరం జయప్రకాష్ కాలనీకి చెందిన నవీన్ అనే గిరిజన యువకుడిపై మూత్రవిసర్జన చేసిన వారిని.. అరెస్ట్ చేసి శిక్షించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జవాజి రాజు, బి .రఘురామ్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మితిమీరిన మద్యం, మాదక ద్రవ్యాలు పుచ్చుకున్న వారిలో మృగం ఇలా బయటకు వస్తుందనడానికి ఒంగోలులో జరిగిన ఈ ప్రత్యక్ష ఘటన ఓ ఉదాహరణని వారు తెలియజేశారు. ఈ ఘటనలో ఆరుగురిని అరెస్టు చేశారని, మిగిలిన ముగ్గురిని కూడా వెంటనే అరెస్టు చేయాలని కోరారు. ఇటువంటి ఘటనలు పదే పదే జరగకుండా ప్రభుత్వం పోలీసు యంత్రాంగం దృష్టి సారించి దోషులు కఠినంగా శిక్షించి బాధితులకు అండగా నిలవాలని వారు కోరారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోవాలి: వెంకటేష్

ప్రజాశక్తి-చీరాల

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్‌బాబు అన్నారు. బుధవారం మునిసిపాలిటీ పరిధిలోని వైకుంఠపురం-గ్రామసచివాలయం పరిధిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. జగనన్న సురక్ష ద్వారా అర్హులైన లబ్ధిదారులు అందరికీ వెంటనే కుల ఆదాయ ఇతర సర్టిఫికెట్లను వెంటనే అందజేస్తామన్నారు. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, మునిసిపల్ డిఎ ఐసయ్య, అప్పాల అరుణ, షేక్ సుభాని, అప్పాల శ్రీనివాసరెడ్డి, షేక్ ఖాతూరినిసా, షేక్ రీయాజ్, షేక్ కబీర్, పొత్తూరు సుబ్బయ్య పాల్గొన్నారు.

పిఎల్ఆర్ ప్రసాద్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-చీమకుర్తి

జిల్లా కంకర మిల్లుల యజమానుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు, పిఎల్ఆర్ సంస్థల అధినేత పంగులూరి ప్రసాదరావుకు పలువురు ఘనంగా నివాళులర్పించారు. బుధవారం ఒంగోలులోని చెన్నకేశవనగర్‌లోని స్వగృహం వద్ద పిఎల్ఆర్ ప్రసాదరావు పెద్దకర్మ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, మాజీ ఎంపీ మధు, టిడిపి మాజీ ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్, విజయ్‌కుమార్ పిఎల్ఆర్ ప్రసాదరావు చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులు పంగులూరి అన్వేష్ దంపతులు, పంగులూరి ప్రభాకరరావు దంపతులు, శింగవరపు అనూష హరీష్‌చంద్ర దంపతులు, పంగులూరి శ్రీకాంత్ దంపతులు, మన్నం సుబ్బారావు దంపతులు, కల్లూరి అంజిబాబు దంపతులు, డాక్టర్ కల్లూరి వెంకటేశ్వరరావు దంపతులు, డాక్టర్ గొట్టిపాటి వంశీకృష్ణ దంపతులు, పోటు సునీత మురళీకృష్ణ దంపతులను పరామర్శించారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర నాయకులు వై వెంకటేశ్వరరావు, జె.జయరాం, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి, తెలంగాణా సిఐటియు ప్రధాన కార్యదర్శి పి.భాస్కర్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్, కంకర మిల్లుల యజమానుల సంఘం నాయకులు బొమ్మిశెట్టి మధుసూదనరావు, ఉన్నం సుబ్బారావు, మన్నం ప్రసాద్, మేదరమెట్ల శ్రీనివాసులు, బిఎంఆర్ సంస్థల అధినేత శంకరరావు నివాళులర్పించారు. నల్లూరి పౌండేషన్ అధినేత, ప్రవాస భారతీయులు నల్లూరి వెంకటశేషయ్య దుబాయ్ నుంచి ఫోను ద్వారా పిఎల్ఆర్ ప్రసాదరావు కుటుంబసభ్యులను పరామర్శించారు.



పిఎల్ఆర్ ప్రసాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న వి.శ్రీనివాసరావు, నేతలు



పిఎల్ఆర్ ప్రసాద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దామచర్ల జనార్ధన్

గుక్కెడు నీళ్లు కూడా ఇవ్వలేని జగన్

- లీటర్ రూ.వెయ్యి పెట్టి తాగే సిఎంకు ప్రజల కష్టాలు ఎలా తెలుస్తాయి?
- టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్
- 2100 కి.మీ. మజిలీకి చేరిన పాదయాత్ర



ఉగ్ర నరసింహారెడ్డికి పూలమాల వేసి.. అభినందిస్తున్న లోకేష్

ప్రజాశక్తి-కనిగిరి

లీటరు రూ.వెయ్యి విలువ చేసే నీరు తాగే సిఎం జగన్‌కు ప్రజల కష్టాలు ఎలా తెలుస్తాయని, గ్రామీణ ప్రజలకు గుక్కెడు నీళ్లు ఇవ్వలేని వ్యక్తి సిఎంగా ఉండటం రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యమని టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ ఆరోపించారు. పిసిపల్లి మండలం అలవలపాడు నుంచి ప్రారంభమైన టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర అజీస్‌పురం వద్ద కనిగిరి మండలంలో ప్రవేశించింది. 2100 కి.మీ.ల మైల్ స్టోన్‌ను చేరుకుంది. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో 5 కోట్ల మంది ప్రజల ఆశీస్సులతో జనగళమే యువగళమై ప్రభంజనంగా సాగుతున్న పాదయాత్ర ఈ రోజు కనిగిరి మండలం అజీస్‌పురం వద్ద 2100కిమీ మైలురాయిని చేరుకోవటం సంతోషకరమన్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత అజీస్‌పురంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటుచేసి ఇంటింటికి కుళాయిల ద్వారా సురక్షితమైన తాగునీటిని అందించటం జరురుగుతుందని హామీ ఇస్తూ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అజీస్‌పురంలో పాదయాత్ర ప్రవేశించగానే గజమాలతో టిడిపి శ్రేణులు లోకేష్‌కు ఘనంగా స్వాగతం పలికారు.

సమస్యలను విన్నవించిన గ్రామస్తులు

అజీస్‌పురం గ్రామ ప్రజలు నారా లోకేష్‌కు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో సుమారు 800 కుటుంబాలు నివసిస్తున్నాయని, ఎన్నో సంవత్సరాలుగా తాగునీటి సమస్య ఉందని, ఫ్లోరైడ్ అత్యధికంగా ఉండటంతో కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్నామని ఆవేదన వెలిబుచ్చారు. వర్షం పడితే తప్ప పంటలకు నీరందే పరిస్థితి లేదన్నారు. టిడిపి పాలనలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు మంజూరు చేసినప్పటికీ ఇంతవరకు ట్యాంకు పనులు చేపట్టలేదని తెలిపారు. స్పందించిన లోకేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన జలజీవన్ మిషన్ అమలులో మన రాష్ట్రం 18వ స్థానంలో ఉందన్నారు. జగన్ అండ్ కోకు దోచుకోవటం, దాచుకోవటం తప్ప సమస్యలపై ఎటువంటి శ్రద్ధ లేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అజీస్‌పురంలో స్టోరేజ్‌ట్యాంక్ నిర్మిస్తామన్నారు. వాటర్ గ్రిడ్ ఏర్పాటు ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు తాగునీటి కష్టాలను శాశ్వతంగా చెక్ పెడతామన్నారు. ఈ పాదయాత్రలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కనిగిరి మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, టిడిపి నాయకులు ముచ్చుమారి చెంచిరెడ్డి, షేక్ ఫిరోజ్, అహ్మద్, తమ్మినేని వెంకటరెడ్డి, నుదురుపాటి సుబ్బయ్య, మాలపాటి ఓబుల్‌రెడ్డి, రాచమళ్ల శ్రీనివాసరెడ్డి, చింతలపూడి తిరుపాలు, ఆర్‌వి నారాయణ పాల్గొన్నారు.




లోకేష్ పాదయాత్రలో పాల్గొన్న టిడిపి కార్యకర్తలు, అభిమానులు

లోకేష్‌కు ఘనస్వాగతం

పిసిపల్లి: నారా లోకేష్ చేపట్టిన పాదయాత్ర మండలంలో రెండోరోజు దిగ్విజయంగా ముగిసింది. పెద అలవలపాడు నుండి చింతలపాలెం, రామాపురం, బండపాలెం వరకు టిడిపి అభిమానులు అడుగడుగునా నీరాజనాలు పట్టారు. రామాపురంలో సర్పంచ్ కనపర్తి శాంసన్ ఆధ్వర్యంలో లోకేష్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గుదేవారిపాలెం గ్రామస్తులు ఆయనతో మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో కందుకూరు ఆర్‌అండ్‌బి రోడ్డు నుండి గుదేవారిపాలెం వరకు సుమారు రూ.1.94 కోట్లతో తారురోడ్డు మంజూరు చేశారు గానీ ఈ ప్రభుత్వం ఆ రోడ్డు గురించి పట్టించుకోలేదన్నారు. లోకేష్ స్పందిస్తూ టిడిపి పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా 25వేల కిమీ రోడ్డు నిర్మించారని మిగతారోడ్లు కూడా రాష్ట్రవ్యాప్తంగా అధికారంలోకి వచ్చాక నిర్మిస్తామని చెప్పారు. జగన్ ప్రభుత్వం కనీసం రోడ్ల గురించి పట్టించుకోలేదన్నారు. జగన్‌ను ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఎంఎల్‌ఏగా ఉన్న సమయంలో నిర్మించిన పాలేటి బ్రిడ్జి వద్ద మహిళలు స్వాగతం పలికి హారతి పట్టారు. పాదయాత్రలో డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, పిసిపల్లి మండల అధ్యక్షులు వేమూరి రామయ్య, పారిశ్రామికవేత్త కోటపాటి జనార్ధన్ పాల్గొన్నారు.



లోకేష్‌తో టిడిపి జిల్లా నేతలు



లోకేష్‌ను కలిసిన చింతమనేని ప్రభాకర్



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న నారా లోకేష్



చిన్నారిని ముద్దాడుతూ..



బాలికతో లోకేష్ కరచాలనం

పేదల సంక్షేమమే ధ్యేయం : మంత్రి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ తెలిపారు. యర్రగొండపాలెం-1,2 సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సంధర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేయడంలో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నామని తెలిపారు. వాలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్నారని, వారి సేవలు వెల కట్టలేనివని అన్నారు. వాలంటీర్లు అంటే జగనన్న సైనికులు అని, కరోనా సమయంలో కూడా ప్రజలకు ఎంతో విశేష సేవలు చేశారని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే గౌరవ వేతనంతో వాలంటీర్లు ప్రజలకు సేవ చేస్తున్నారని, అలాంటి వారిపై నిందలు మోపడం హేయమైన చర్య అన్నారు. పవన్ కళ్యాణ్ పిచ్చిపట్టిన వాడిలా తన ఇష్టానుసారంగా మాట్లాడితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపిపి దొంతా కిరణ్‌గౌడ్, జడ్‌పిటిసి చేదూరి విజయ భాస్కర్, జిల్లా పరిషత్ కోఅప్షన్ మెంబర్ సయ్యద్ షాబార్ బాషా, సర్పంచులు రామావత్ అరుణాబాయి, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, డిఎల్‌డిఒ సాయికుమార్, తహశీల్దారు రవీంద్రారెడ్డి, ఎంపిడిఒ నాగేంద్ర ప్రసాద్, ఏడిఏ నీరజ తదితరులు పాల్గొన్నారు. **మార్కాపురం :** ఖర్చు లేకుండా ప్రజల ఇంటి ముంగిటకే ధ్రువపత్రాలను అందించేందుకు జగనన్న సురక్ష పథకాన్ని సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టారని, ఈ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ కోరారు. మార్కాపురం మున్సిపాలిటీలోని 29, 30, 31, 32వ వార్డుల్లోని 17, 18వ సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా


సర్టిఫికెట్లు అందజేస్తున్న మంత్రి సురేష్

లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగ అరుణ, షేక్ చిన్న షేక్షావలి, పట్టణ జెసిఎస్ కన్వీనర్ పత్తి రవిచంద్ర, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. **త్రిపురాంతకం :** మండల కేంద్రమైన త్రిపురాంతకంలోని -1,2 సచివాల యాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచి పొన్న వెంకటలక్ష్మి, ఇఒఆర్‌డి మురళి మోహన్, తహశీల్దారు కిరణ్, ఎంపిడిఒ సాంబశివరావు, ఎంపిపి కోట్ల సుబ్బారెడ్డి, మాజీ ఎంపిపి ఆళ్ళ ఆంజనేయ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ పొలిరెడ్డి పాల్గొన్నారు. **టంగుటూరు :** మండల పరిధిలోని జమ్ములపాలెం, మల్లవరప్పాడు గ్రామాలలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనర్ చింతపల్లి హరిబాబు, జమ్ముల పాలెం సర్పంచి రావూరి స్నేహ, తహశీల్దారు కొల్లిబోయిన సంజీవరావు, ఇఒపిఆర్‌డి నర్రా జగదీష్ బాబు, సచివాలయ కన్వీనర్లు పాటిబండ్ల కమలాకర్, పద్మావతి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. **వెలిగండ్ల :** మండల పరిధిలోని మరపగుంట్ల, కొటాలపల్లి గ్రామ సచివాలయ పరిధిలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమానికి అధికార పార్టీ ప్రజాప్రతినిధులు డుమ్మా కొట్టి పార్టీ పెద్దల తీరుపై తమ అసంతృప్తిని బహిరంగ పరిచారు. **పెద్దారవీడు :** మండల పరిధిలోని సుంకేసుల గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి గుడ్డెపోగు రమేష్, ఎంపిడిఒ నాసర్‌రెడ్డి, ఎంపిటిసి భూతపాటి అబ్రవతి, పంచాయతీ కార్యదర్శి ఆర్.పెద్దిరాజు, వి.సుగంధర్, విఆర్ఒ కె.బేబీ, వార్డు నెంబర్లు మండ్లా పెద్దగాలిం తదితరులు పాల్గొన్నారు. **గిద్దలూరు రూరల్ :** మండల పరిధిలోని వెల్లుపల్లె గ్రామ సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కడప లక్ష్మి, ఎంపిడిఒ హైమవతి , సర్పంచి రాజశేఖర్ రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ ఓబులరావు, మాధవరెడ్డి పాల్గొన్నారు. **దర్శి :** మండల పరిధిలోని బసిరెడ్డిపల్లి, బండివెలిగండ్ల, దర్శి సచివాలయ వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు కీసరి రాంభూపాల్‌రెడ్డి, సర్పంచులు కీసరి రాంభూపాల్‌రెడ్డి, రమణమ్మ, శేషిరెడ్డి, ఇఒఆర్‌డి గుత్తా శోభన్‌బాబు, తహశీల్దారు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **అర్ధవీడు :** మండల పరిధిలోని యాచారం, మాగుటూరు సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిడిఒ జగదీష్, జడ్‌పిటిసి విజయమ్మ, యాచారం సర్పంచి, తహశీల్దారు ఉమరాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. **మద్దిపాడు :** మండల పరిధిలోని అన్నంగి, దొడ్డవరం గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ఎమ్మెల్యే సుధాకర్‌బాబు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వాకా అరుణ కోటిరెడ్డి,వైస్ ఎంపిపి పైడిపాటి వెంకట్రావు, సర్పంచి పళ్ళపాటి లోకేశ్వరి, మాజీ సర్పంచి రావిపాటి సుజాత, బూరేపల్లి సర్పంచ్ రావిపాటి అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-వెలిగండ్ల

మండల పరిధిలోని పందువ నాగులవరం, వెదుర్ల చెరువు, పందువ, మోటుపల్లి గ్రామాలకు చెందిన 60 కుటుంబాల వారు టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆధ్వర్యంలో నారా లోకేష్ సమక్షంలో బుధవారం టిడిపిలో చేరారు. లోకేష్ వారి కండవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ సైకో ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టాపోయారన్నారు. పార్టీలో చేరిన వారిలో ముక్కు తిరుపతిరెడ్డి, గాలి శ్రీనివాసరెడ్డి, మన్నెపాలి రవి, సంపత్‌రాజ్, అరవ చిన్ననాగయ్య, కుర్రా చెంచయ్య ఉన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు శ్యామల కాశిరెడ్డి, చిలకల కృష్ణారెడ్డి, దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, కర్నాటి భాస్కర్‌రెడ్డి, మోటాటి సుబ్బారెడ్డి త్.దితరులు పాల్గొన్నారు. **పొదిలి :** మండల పరిధిలోని కంభాలపాడు గ్రామానికి చెందిన 20 కుటుంబాల వారు మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. వారికి కందుల నారాయణరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మీగడ ఓబుల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ముల్లా ఖుర్దూస్, ధమాల చెన్నయ్య, ధమాల చెన్నకేశవలు, దమాల బాల చెన్నయ్య, ధమాల మాచర్ల, ధమాల బ్రహ్మనాయుడు, ధమాల బాలచంద్ర పాల్గొన్నారు.

గర్భిణులకు అన్నదానం

గిద్దలూరు : సివి.రెడ్డి సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు చేరెడ్డి వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణు లకు బుధవారం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యశాల సూపరిండెంట్ సూరిబాబు, చేరెడ్డి. జయరామిరెడ్డి, యర్రం వెంకటరామిరెడ్డి, మహానంది, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువా బహూకరణ

నాగులుప్పలపాడు

మండల పరిధిలోని ఉప్పుగుండూరు ఎకెజిఎన్ జిల్లాపరిషత్ హైస్కూల్‌కు 1999-2000 విద్యా సంవత్సరంలో పాఠశాలలో పదవ తరగతి పూర్వ విద్యార్థులు బుధవారం బీరువా బహూకరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి చిన్నగంజాం ఎంపిపి కోమట్ల అంకమ్మరెడ్డి, కల్లూరు ఎస్ఐ గారపాటి రాజ్యలక్ష్మి, విశాఖ జిల్లా మదురవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు డాక్టర్ యాదల అనిల్ , విశ్రాంత సైనికుడు వై.శ్రీహరిరెడ్డి, కోయి శ్రీహరినాథ్ పాల్గొన్నారు

రైతులతో సమావేశం

తర్లుపాడు : మండల పరిధిలోని కేతగుడిపి రైతు భరోసా కేంద్రం పరిధిలోని రైతులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పంట నమోదు ప్రతి రైతు విధిగా చేయించుకోవాలన్నారు. తద్వారా పంట నష్టపరిహారం, రైతు భరోసా, పిఎం కిసాన్, ఉచిత పంటల బీమా వర్తిసాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచి దూదేకుల పెద్దమస్తాన్, ఉద్యానవనశాఖ అధికారి డి.రమేష్, గ్రామ సచివాలయ కన్వీనర్ కె.మల్లారెడ్డి, విద్యాకమిటీ చైర్మన్లు పాల్గొన్నారు.

ఓటర్ల పరిశీలనపై శిక్షణ

ప్రజాశక్తి-దర్శి

రాష్ట్ర ప్రభుత్వం ఓటర్ల జాబితా వెరిఫికేషన్లు ఈనెల 21 నుంచి వచ్చే నెల 21 వరకూ నిర్వహిస్తుందని, టిడిపి బూత్ లెవల్ ఏజంట్లు వెరిఫికేషన్‌లో ఎలాంటి అవకతవకలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే నారపశెట్టి పాపారావు, టిడిపి నియోజకవర్గ పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మయ్యచౌదరి తెలిపారు. స్థానిక టిడిపి టిడిపి కార్యాలయంలో బూత్ ఏజంట్లకు బుధవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ అర్హత ఉన్న ఓటర్లను చేర్పించి, తొలిగింపులను జాగ్రత్తగా పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య, టిడిపి పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, మండల అధ్యక్షుడు చిట్టే వెంకటేశ్వర్లు, నాయకులు మారెళ్ల వెంకటేశ్వర్లు, శోభారాణి, సంగా తిరుపతిరావు పాల్గొన్నారు.

మంత్రి క్యాంపు కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవనగర్‌లో ఏర్పాటు చేసిన తన క్యాంపు కార్యాలయాన్ని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ బుధవారం ప్రారంభించారు. మంత్రి డాక్టర్ సురేష్ స్థిర నివాసం మార్కాపురం కావడంతో పాటు తాను ప్రాతినిధ్యం వహిస్తున్న యర్రగొండపాలెం నియోజకవర్గం లోని పెద్దారవీడు, పెద్దదోర్నాల మండలాల ప్రజలకు మార్కాపురం రావడం సులభతరం కోసం ఇక్కడ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసిపి పెద్దారవీడు మండల కన్వీనర్ పొలిరెడ్డి కృష్ణారెడ్డి, తిమ్మిశెట్టి సత్యం, మంత్రి వ్యక్తిగత కార్యదర్శులు శర్మ, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్ర ఏర్పాట్లపై సమీక్ష

ప్రజాశక్తి-పొదిలి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రఈ నెల 21న మార్కాపురం నియోజకవర్గంలోకి ప్రవేశించనుంది. అందులో భాగంగా పాదయాత్ర ఏర్పాట్ల గురించి స్థానిక టిడిపి కార్యాలయంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందుల నారాయణ రెడ్డితో సమీక్షించారు. . అనంతరం కొనకన మిట్ల, పొదిలి మండలాల్లో రెండు చోట్ల రాత్రి బస చేయనున్న ప్రదేశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ జడ్‌పిటిసి కాటూరి వెంకట నారాయణ బాబు, మాజీ సర్పంచ్ కాటూరి నారాయణ



కందులతో చర్చిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి

ప్రతాప్, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ మాజీ సభ్యురాలు డాక్టర్ స్వర్ణ గీత, పొదిలి ఎఎంసి మాజీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య, టిడిపి కొనకనమిట్ల మాజీ అధ్యక్షుడు తాతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, శివాలయం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, టిడిపి మండల అధ్యక్షుడు మీగడ ఓబుల్ రెడ్డి, పట్టణ ముల్లా ఖుర్దూస్, మౌలాలి, కార్యదర్శి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రూ.1.50 లక్షల చెక్కు అందజేత

దర్శి : దర్శి నగరపంచాయతీలోని శివరాజ్‌నగర్ మండల ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా చేస్తూ అనారోగ్యంతో మృతి చెందిన కోటేశ్వరరావు కుటుంబానికి యుటిఎఫ్ కుటుంబ సంక్షేమ నిధి నుంచి రూ.1.50 లక్షల చెక్‌ను బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ధనిరెడ్డి వెంకటరెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు మీనిగ శ్రీను, ప్రధానకార్యదర్శి ఖాశిం, డి. రాజశేఖర్, నాగేశ్వరరావు, విజయకుమార్, భాస్కరరెడ్డి, వెంకటసుబ్బయ్య, లక్ష్మీకాంత్, సునీల్ పాల్గొన్నారు.

గొర్రెలకు ఉచితంగా

బీమా సౌకర్యం కల్పించాలి : జిఎంపిఎస్

ప్రజాశక్తి-మార్కాపురం

పశు బీమా పథకంలో గొర్రెలకు ఉచితంగా బీమా సౌకర్యం కల్పించాలని, గొర్రె ఖరీదును రూ. 6 వేల నుంచి రూ. 10 వేలకు పెంచాలని ఎపి గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు డిమాండ్ చేశారు. మార్కాపురం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పశు సంవర్ధక శాఖ డిప్యూటి డైరెక్టర్ వెంకటసుబ్బయ్య ద్వారా రాష్ట్ర పశు సంవర్ధక శాఖ డైరెక్టర్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతి రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల కాపర్లకు ఎంతో కొంత ఉపయోగపడుతున్న వైఎస్ఆర్ పశు నష్ట పరిహార పథకాన్ని రద్దు చేసినట్లు తెలిపారు. దానికి సంబంధించి రావాల్సిన పెండింగ్ నిధులు కూడా పూర్తిస్థాయిలో పెంపకం దారులకు జమ కాలేదని తెలిపారు. దాని స్థానంలో పశు బీమా పథకం పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. అందులో ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పుకొని ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పడం సరైనది కాదన్నారు. ఈ పథకంలో గొర్రె ఖరీదును రూ. 6 వేలుగా నిర్ణయించారని తెలిపారు. గొర్రె ఖరీదు మార్కెట్లో రూ. 10 వేల నుంచి రూ. 15 వేల ధర పలుకుతున్నదన్నారు. ప్రభుత్వమే అన్ని గొర్రెలకు ఉచితంగా బీమా సౌకర్యం కల్పించాలని, ట్యాగులు సిస్టం ఎత్తివేయాలని, గొర్రె ఖరీదును రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుమ్మా బాలనాగయ్య, మండల అధ్యక్షుడు నక్కా గంగరాజు, కార్యదర్శి సంపతి శ్రీను, ఉపాధ్యక్షుడు రొడ్డ రంగయ్య, మర్రి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు .


వినతిపత్రం అందజేస్తున్న జిఎంపిఎస్ నాయకులు

సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

అట్టహాసంగా గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలు

ప్రజాశక్తి-బాపట్ల

గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ 4వ రాష్ట్ర మహాసభలు జిల్లా సిఐటియు ఆధ్వర్యంలో బాపట్ల ఎన్జీవో హోంలో బుధవారం అట్టహాసంగా జరిగాయి. మహాసభ సందర్భంగా బాపట్ల పట్టణంలో గ్రామ పంచాయతీ కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో తొలిసారిగా జరిగిన రాష్ట్ర నాలుగో మహాసభకు గ్రామపంచాయతీ ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నూతన అధ్యక్షులు డి వెంకట్రామయ్య అధ్యక్షత వహించిన సభలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ నూర్ మహమ్మద్ మాట్లాడుతూ రాష్ట్రంలో 13వేల గ్రామ పంచాయతీల్లో 27వేల 8వందల మంది, మరో 18 వేలమంది క్లాప్ మిత్రలు పనిచేస్తున్నారని అన్నారు. వారి సమస్యలు పరిష్కరించటంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో విఫలమైందని అన్నారు. ఎన్నికల ముందు గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తానని, కనీస వేతనాలు అమలు చేస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఇప్పటికే ఉద్యోగాల్లో ఉన్న కార్మికులను తొలగించి వారి పొట్టగొట్టాడన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే చలో విజయవాడ నిర్వహిస్తామని



ప్రదర్శన నిర్వహిస్తున్న యూనియన్ నాయకులు, కార్యకర్తలు

హెచ్చరించారు. ఎన్నికల సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. 1999లో ఉమ్మడి రాష్ట్రంలో జారీ చేసిన 551 జీవోలో ఉన్న గుర్తింపు కార్డులు, కనీస వేతనం, ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి పథకాలు ఏ ఒక్కటి కూడా అమలు కావడం లేదన్నారు. కమిటీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కె ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికులకు ఒకే విధమైన విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఒకే విధమైన వేతనాలు అమలు కావడం లేదని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక కార్మికుల్లో అభద్రతా భావాన్ని పెంచి వెట్టిచాకిరీ చేయించేందుకు అధికార పార్టీ నాయకులు బెదిరిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో పంచాయతీ వర్కర్ల సమస్యలపై భవిష్యత్తులో పోరాటం కొనసాగించాలని సభలో తీర్మానం చేశారు

16 మందితో నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక

అధ్యక్షుడిగా వెంకటరామయ్య, కార్యదర్శిగా నూర్ మహమ్మద్

గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ నూతన రాష్ట్ర కమిటీ 16 మందితో ఏకగ్రీవంగా ఎన్నికయింది. కమిటీ నూతన అధ్యక్షులుగా డి వెంకటరామయ్య, ప్రధాన కార్యదర్శిగా ఎస్ నూర్ మహమ్మద్, గౌరవాధ్యక్షులుగా కె ఉమామహేశ్వరరావు, కోశాధికారి కె శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా ఎం పోలినాయుడు, జి రామాంజనేయులు, ఇ వెంకటేశ్వరరావు, జి నాగేశ్వరరావు, చిన్నారావు, కార్యదర్శులుగా వి కోటిరాము, కె శివప్రసాద్, సిహెచ్ సుబ్బారావు, అనిల్ కుమార్, రమేష్ ఎన్నికయ్యారు. తొలుత సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించారు. మహాసభలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష్య కార్యదర్శులు సిహెచ్ మణిలాల్, సిహెచ్ మజుందార్, బాపట్ల పట్టణ కార్యదర్శి జే శామ్యూల్, కే శ్రీనివాసరావు, వివిధ జిల్లాల కమిటీల నాయకులు పాల్గొన్నారు.

గిరిజనులకు సాయం పంపిణీ

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

బాపట్ల మండలం సూర్యలంక సముద్రతీరం వద్ద ఉన్న గిరిజన కుటుంబాలకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుధవారం బియ్యం, నిత్యావసర వస్తువులు పంపిణీ చేసినట్లు ఆర్గనైజేషన్ గౌరవాధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. పేదవారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఎటువంటి ఆధారం లేని గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం పక్క స్థలాలు కేటాయించి గృహాలు నిర్మించి ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బండ్రెడ్డి గోపి, ఉపాధ్యక్షులు మద్దిబోయిన గోపి, జంగం దాసు, ట్రెజరర్ సువర్ణ రాజు, సభ్యులు మొహ్మద్ ఖాజా, నరాలశెట్టి నాగరాజు, విన్నకోట శ్రీనివాసరావు, చల్లా మధుసూదనరావు, కందుల శ్రీకాంత్, యాశం రాజా రమేష్, కోటికలపూడి జయరాం, చల్లా మధు, భూమా పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పర్చూరు

ఇటీవల అనారోగ్యానికి గురయి శస్త్ర చికిత్స అనంతరం విశ్రాంతి తీసుకుంటున్న పబ్లిక్ వెబ్ వేటు న్యూస్ రిపోర్టర్ కట్టమూడి ధనుంజయకు రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆర్థిక సాయాన్ని అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు నాగబైరు శ్రీనివాసరావు రోటరీ సభ్యుల ఆర్థిక సహకారంతో సభ్యులతో కలిసి వెళ్లి పది వేల రూపాయల ఆర్థిక సాయం, ఫ్రూట్స్ అందజేశారు. ఈ



ధనుంజయకు సాయం అందిస్తున్న క్లబ్ ప్రతినిధులు

కార్యక్రమంలో కార్యదర్శి పంబి సదానందరెడ్డి, సభ్యులు కోటా శ్రీనివాసరావు, పాబోలు వెంకన్న పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు: ఎస్పి

ప్రజాశక్తి-సంతమాగులూరు

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పి వకుల్ జిందాల్ తెలిపారు. వార్షిక తనిఖీలో భాగంగా బుధవారం సంతమాగులూరు పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. పోలీస్ స్టేషన్‌లో పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి క్రైమ్ జరుగుతున్నాయి, కేసుల పురోగతి ఎలా ఉంది, అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారిపై జరుగుతున్న యాక్సిడెంట్ కేసులను ఎలా కంట్రోల్ చేయాలి అనే అంశాలపై పరిశీలన చేసినట్లు తెలిపారు. గతంలో కంటే ఇప్పుడు చాలా వరకు ప్రమాదాలు తగ్గాయన్నారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టడం, స్టేషన్ సిబ్బంది పనితీరు, ఎస్ఐ, సీఐల పనితీరును పరిశీలించినట్లు ఆయన తెలిపారు. తప్పులు చేసిన అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని అన్నారు. సంతమాగులూరు పోలీస్ స్టేషన్ గతంలో మోడల్ స్టేషన్‌గా ఎంపికైనా కూడా ఇంతవరకు నిర్మాణాలు చేపట్టలేదని, ఇప్పటికైనా మోడల్ స్టేషన్‌ను నిర్మించాలని ఏల్చూరు గ్రామ ప్రజాప్రతినిధి ఒరుగంటి కోటిరెడ్డి ఎస్పి దృష్టికి



పోలీసులతో గౌరవ వందనం స్వీకరిస్తున్న ఎస్పి

తీసుకొచ్చారు. అలాగే అధికారులకు వాహనాలు కూడా సమకూర్చాలని పలువురు ఎస్పి దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి ముందుగా పోలీస్ అధికారులతో పాటు, మహిళా పోలీసులు, మండల ప్రజా ప్రతినిధులు పుష్ప గుచ్ఛాలతో, మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో ప్రజాప్రతినిధులు, సర్పంచులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పి టి వెంకటేశ్వర్లు, సిఐ ప్రభాకర్, ఎస్ఐ ఎంవి శివకుమార్, ఎంపీపీ ఎనుబర్ల ఎలమంద, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు సన్నెబోయిన గురు యాదవ్, వైసిపి మండల కన్వీనర్ చింతా రామారావు, నాయకులు అట్లా పెద్ద వెంకటరెడ్డి, దుద్దేల గాలెయ్య, వి ముసలారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమలు తేవడం అభినందనీయం

మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

ప్రజాశక్తి-కర్లపాలెం

బాపట్ల కేంద్రంగా పెట్టుబడులతో పరిశ్రమలు నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముందుకు వచ్చిన ఛాయిస్ క్యానింగ్ పరిశ్రమ ప్రతినిధులను స్ఫూర్తిగా అభినందిస్తున్నట్లు మాజీ శాసనమండలి సభ్యులు అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. బుధవారం కర్లపాలెం మండలం దమ్మనవారిపాలెం పంచాయతీ పరిధిలో అన్నం సతీష్ ప్రభాకర్ మెరైన్ కంపెనీలో ఛాయిస్ గ్రూప్ ఆధ్వర్యంలో మొబైల్ ల్యాబ్‌ను ఛాయిస్ క్యానింగ్ కంపెనీ అధినేత జోస్ థామస్‌తో కలిసి ప్రారంభించారు. అన్నం సతీష్ ప్రభాకర్ మాట్లాడుతూ ఆక్వా రైతుల సౌకర్యం కోసం ఛాయిస్ క్యానింగ్ సౌజన్యంతో కోటి యాభై లక్షల విలువలతో కూడిన బైల్ ల్యాబ్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. భారీ వ్యయంతో ఛాయిస్ క్యానింగ్ కంపెనీ బాపట్ల కేంద్రంగా ఏర్పాటు చేయడం ద్వారా కొన్ని వేల మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు. రియల్ ఎస్టేట్, స్కూల్స్, ఓడలు వ్యాపారాలలో



జెండా ఊపి ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్

విదేశాలలో పరిశ్రమలు ఏర్పాటు చేస్తూ కొన్ని లక్షల మందికి ఉపాధి కలిగిస్తున్న పెద్ద కంపెనీ బాపట్ల రావడం ఎంతో గర్వకారణమని అన్నారు. రైతుల కోసం రూ.కోటి 50 లక్షలతో కూడిన అత్యధిక సౌకర్యాలతో సాంకేతిక ప్రమాణాలతో ఉన్న మొబైల్ ల్యాబ్ స్థానికంగా ఉండడంతో నేరుగా ఆక్వా రైతుల వద్దకే వెళ్లి యాంటీ బయోటెక్ పరీక్షలు చేయడం సాధ్యమవుతుందన్నారు. ఛాయిస్ క్యానింగ్ అధినేత థామస్ మాట్లాడుతూ అత్యంత వైవిధ్య భరితమైన ఛాయిస్ గ్రూపులో భాగమైన ఛాయిస్ క్యానింగ్ పరిశ్రమ సముద్ర ఆహార ఎగుమతిలో అగ్రగామిగా ఉందని, భారతదేశపు మొట్టమొదటి మొబైల్ ఎలిశా ల్యాబ్ బాపట్ల కేంద్రంగా ప్రారంభించామని అన్నారు. ఛాయిస్ గ్రూప్ యొక్క 70వ సంవత్సరంలో సమ్మేళనం ఆక్వా కల్చర్ రంగంపై సానుకూల ప్రభావాన్ని సృష్టించడానికి సిద్ధంగా ఉందని అన్నారు. నాణ్యత, ఆవిష్కరణలు, పర్యావరణ సారథ్యం పట్ల స్థిరమైన నిబద్ధతతో ఛాయిస్ గ్రూప్‌లో పరిశ్రమలో విప్లవాత్మక మార్పులను కొనసాగిస్తుందని, అత్యధిక సౌకర్యాలు సాంకేతికత ఉత్తమ అభ్యాసాల పట్ల అంకితభావం దేశీయ అంతర్జాతీయ మార్కెట్లలో అత్యుత్తమ ప్రతిభను సంపాదించాయని చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్‌తో కలిసి పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం సంతోషంగా భావిస్తున్నానని అన్నారు.

లంచం కొట్టు.. పెన్షన్ పట్టు

ఇంకొల్లు సచివాలయ సిబ్బంది చేతివాటం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

కొత్త పెన్షన్ మంజూరు కావాలంటే చెయ్యి తడపాల్సిందే అంటున్నారు ఇంకొల్లు సచివాలయ సిబ్బంది. పెన్షన్‌కు రూ.2 వేలు రేటు కూడా నిర్ణయించారు. వాలంటీర్ల ద్వారా లబ్ధిదారుల నుంచి సదరు మొత్తాన్ని స్వాహా చేస్తున్నారు. బాధితులు కొత్త పెన్షన్ మంజూరవుతుందనే ఆశతో ముందుగానే చడీచప్పుడు కాకుండా లంచం పడేస్తున్నారు. ఇటీవల భర్త చనిపోయిన ఓ మహిళ తన పొలం పాసు పుస్తకం తన పేరున మార్చేందుకు వెళితే పేరు మార్చలేదు. తిరిగి సదరు అధికారి వద్దకు వెళ్లి రూ.5 వేలు లంచం పడేస్తే 2 రోజుల్లో పని పూర్తి చేశాడు. రెవెన్యూ వారికంటే సచివాలయ ఉద్యోగులు కొంతమంది డబ్బులు వసూలు చేయటంలో ముదిరిపోయారనే వాదనలు వినవస్తున్నాయి. వాలంటీర్లను ఆసరా చేసుకొని ఈ విధంగా లంచాలకు పాల్పడుతున్నారు. ఇంత కష్టపడి లంచాలు వసూలు చేస్తున్న తమకు కూడా పైసా ఇవ్వకుండా మొత్తం వారే మింగుతున్నారని వాలంటీర్లు గుసగుసలాడుతున్నారు. గ్రామ సచివాలయాలపై పర్యవేక్షణ లోపించటంతో కొంతమంది సిబ్బంది వసూల్ రాజాలుగా రూపాంతరం చెందుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు సచివాలయాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి లంచాలకు చెక్ పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఓట్ల వెరిఫికేషన్‌ను పరిశీలించాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు (చుండూరు)

ఈ నెల 21 నుంచి ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా పరిశీలనలో పార్టీ క్లస్టర్ కన్వీనర్లు బిఎల్ఓలతో భాగస్వాములు కావాలని మాజీమంత్రి, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు సూచించారు. చుండూరులోని బాబు కల్యాణ మండపంలో బుధవారం పార్టీ మండల సర్వసభ్య సమావేశం, ఇంటిగ్రేటెడ్ శిక్షణా తరగతి జరిగాయి. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ ఓట్ల బూత్ వెరిఫికేషన్‌ను బూత్ కన్వీనర్లు, క్లసర్ ఇన్‌ఛార్జులు వేగవంతం చేసి ఎవరివైనా ఓట్లు తొలగించబడ్డయేమోనని పరిశీలించి అట్టి వాటిని తిరిగి నమోదు చేయించాలని అన్నారు. ఓటర్ల జాబితా సమగ్ర సవరణ కార్యక్రమాన్ని చేపడుతున్న దృష్ట్యా ఎన్నికలు ఏ సమయంలోనైనా రావచ్చునని, ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

డిప్యూటీ తహసీల్దారుగా తోట నిరంజన్ బాబు

ప్రజాశక్తి-చెరుకుపల్లి

పాత రేపల్లె తాలూకా డిప్యూటీ తహశీల్దారుగా తోట నిరంజన్ బాబు పదవీ బాధ్యతలు స్వీకరించారు. రేపల్లె, భట్టిప్రోలు, నగరం, నిజాంపట్నం, చెరుకుపల్లి మండలాల పరిధిలోని రేపల్లె ఎమ్మెల్ఎస్ పాయింటు పరిధిలోని ఐదు మండలాలకు ఆయన పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దారుగా విధులు నిర్వహించనున్నారు. గతంలో పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దారుగా పనిచేసిన వెంకటేశ్వరరావు పదోన్నతిపై భట్టిప్రోలు తహశీల్దారుగా బదిలీపై వెళ్లగా, చెరుకుపల్లి మండల డిప్యూటీ తహసిల్దారుగా విధులు నిర్వహిస్తున్న తోట నిరంజన్‌బాబు బదిలీపై రేపల్లె తాలూకా డిప్యూటీ తహశీల్దారుగా బదిలీ అయ్యారు.

నేడు వంకాయలపాడులో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఇంకొల్లు రూరల్

ఇంకొల్లు మండలం వంకాయలపాడు గ్రామ పంచాయతీ ఆవరణలో గురువారం ఉదయం 9 గంటలకు వైద్య శిబిరం ప్రారంభవుతుందని నిర్వాహకులు తెలిపారు. గుంటూరు ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం జరుగుతుందన్నారు. గుండె, మెదడు, నరాలు, వెన్నముక సంబంధిత వ్యాధులకు వైద్యులు ఉచితంగా పరీక్షలు చేసి మందులు అందజేస్తారన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

చర్చి, మసీదులపై దాడులకు తెగబడుతున్న బిజెపి

ప్రజాశక్తి-చీరాల: బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రార్థన మందిరాలపై, మసీదులపై దాడులకు బిజెపి మతోన్మాద శక్తులు దాడులకు తెగబడుతున్నాయని దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలాని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లో బిజెపి మతోన్మాద శక్తులు మసీదు, చర్చలపై, జరుగుతున్న దాడులను వ్యతిరేకిస్తూ బుధవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ ఓ వైపు ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటీకరణ చేస్తూ కార్పొరేట్లకు కట్టబెడుతూ ప్రజల సొమ్మును బిజెపి ప్రభుత్వం దోచుకుంటుందని అన్నారు. తహశీల్దారు ప్రభాకర్‌రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో దళిత బహుజన పార్టీ నాయకులు అలీ, ఖాలీషా, రేవంత్, శ్రీను పాల్గొన్నారు.

లోపాలు లేకుండా ఓటర్ల జాబితా

- పారదర్శకంగా రూపొందించేందుకు చర్యలు
- 30 రోజుల పాటు ఇంటింటి సర్వే
- రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలి
- ప్రెస్‌మీట్‌లో కలెక్టర్ దినేష్‌కుమార్ వెల్లడి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎలాంటి లోపాలు లేకుండా ఓటర్ల జాబితా రూపొందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ఏఎస్.దినేష్‌కుమార్ తెలిపారు. ఇందుకు సంబంధించిన వివరాలను బుధవారం మార్కాపురం సబ్‌కలెక్టర్ సేతు మాధవన్, డిఆర్‌ఒ ఆర్.శ్రీలతతో కలిసి కలెక్టరేట్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన వివరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఇచ్చిన మార్గదర్శకాల మేరకు ఈ నెల 21 నుంచి ఆగస్ట్ 21 వరకు బూత్ లెవల్ అధికారులు (బిఎల్‌ఒ) తో ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇంటింటి సర్వే అనంతరం ఆగస్ట్ 22 నుంచి సెప్టెంబరు 29 వరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ, ఓటరు గుర్తింపు కార్డులలోని ఫోటోలు, చిరునామాలలో తేడాలను సవరిస్తామన్నారు. అక్టోబరు 17 నుంచి నవంబరు 30 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామన్నారు. డిసెంబర్ 26 నాటికి ఫిర్యాదులు, అభ్యంతరాలను పరిష్కరించి వచ్చే ఏడాది జనవరి 5వ తేదీన తుది ఓటర్ల జాబితాను ప్రచురిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ నెల 21 నుంచి జిల్లాలోని మొత్తం 2178 పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇంటింటి సర్వే నిర్వహిస్తానున్నారు. 17 సంవత్సరాలు నిండిన వారిని కూడా భవిష్యత్తు ఓటర్లుగా గుర్తిస్తామని, 18 సంవత్సరాలు నిండిన తరువాత వారిని ఓటర్లుగా చేరుస్తామన్నారు.

ఇంటి నెంబర్ల ఆధారంగానే వరుసగా ఓటర్ల జాబితా రూపొందిస్తామని, కుటుంబ సభ్యులను వేరు చేయకుండా వారికి ఒకేచోట ఓటర్ల జాబితాలో స్థానం కల్పిస్తామన్నారు. ఇప్పటికే ఓటరుగా ఉన్న వారు ఆధార్ కార్డు, మున్సిపాలిటీ అసెస్మెంట్ నెంబరు, కరెంట్ బిల్లు, డ్రైవింగ్ లైసెన్స్ వివరాలను బి.ఎల్.ఓ.లకు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు.


కలెక్టర్ దినేష్‌కుమార్

కొత్తగా ఓటరుగా నమోదు కోరుకునే వారు వయస్సు ధృవీకరణ కోసం ఆధార్ కార్డు, పదో తరగతి మార్కుల సర్టిఫికెట్, జనన ధృవీకరణ పత్రం, పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ వంటివి ఇవ్వాల్సి ఉంటుందన్నారు.

రికార్డు స్థాయిలో జగనన్న సురక్ష సేవలు

జగనన్న సురక్ష కార్యక్రమంలో రికార్డు స్థాయిలో సర్వీసులు అందించినట్లు కలెక్టర్ దినేష్ కుమార్ తెలిపారు. సురక్ష కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ప్రతి సచివాలయ పరిధిలో వారానికి మూడు రోజుల చొప్పున ఈ నెలలో మొత్తం 16 క్యాంపుల నిర్వహణకు ప్రణాళిక రూపొందించామని, ఇప్పటి వరకు 10 క్యాంపులు పూర్తయ్యాయన్నారు.

రాజకీయ పార్టీలతో కలెక్టర్ సమావేశం

సమావేశానికి ముందుగా ఓటర్ల జాబితా సవరణ, ఇంటింటి సర్వేపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వారు చెప్పిన అభ్యంతరాలు, సూచనలు తీసుకున్నారు. సమావేశంలో జెసి కె.శ్రీనివాసులు, మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్, డిఆర్‌ఒ ఆర్. శ్రీలత, ఒంగోలు ఆర్డీవో విశ్వేశ్వరరావు, కనిగిరి ఆర్డీవో అజయ్ కుమార్, వైసిపి రాష్ట్ర ప్రచార కమిటీ ప్రధాన కార్యదర్శి దామరాజు క్రాంతి కుమార్, సిపిఎం నగర కార్యదర్శి జి.రమేష్, టిడిపి నుంచి కాషా బేగ్, బిజెపి నుంచి రమేష్, సిపిఐ నుంచి ఎస్‌డి సర్దార్, కాంగ్రెస్ నుంచి రసూల్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దామచర్ల జనార్ధన్

27న ఒంగోలులోకి 'యువగళం'

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఈనెల 27న ఒంగోలు నియోజకవర్గంలోకి వస్తుందని మాజీ ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్‌రావు తెలిపారు. స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో యువగళం పాదయాత్రపై దామచర్ల జనార్ధన్‌రావు అధ్యక్షతన బుధవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ ఈ నెల 27వ తారీకున యువగళం పాదయాత్ర ఒంగోలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఒంగోలు నియోజకవర్గంలో ఎవరూ చేయని విదంగా పెద్ద ఎత్తున స్వాగత ఏర్పాట్లు, బహిరంగ సభ, జయహో బిసి సభ ఒంగోలులో జరిగే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మంత్రి శ్రీనివాసరావు, వైవి సుబ్బారావు, కొఠారి నాగేశ్వరావు, కామేపల్లి శ్రీనివాసరావు, షేక్ కఫిల్ బాషా, గుర్రాల రాజ్‌విమల్, కరవది వెంకట రామయ్య, నల్లమోతు గంగాధర్, ఎద్దు శశికాంత్ భూషణ్ పాల్గొన్నారు.


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఐద్వా నేతలు

హింసపై పోరుయాత్రను జయప్రదం చేయండి: ఐద్వా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

దేశంలోనూ, రాష్ట్రంలోనూ మహిళలపై రోజురోజుకీ పెరుగుతున్న హింసను అరికట్టాలని ఐద్వా ఆధ్వర్యంలో ఈనెల 28 నుండి ఆగస్టు 8 వరకు జరిగే పోరుయాత్రను జయప్రదం చేయాలని ఐద్వా ఒంగోలు నగర అధ్యక్ష కార్యదర్శులు బి. గోవిందమ్మ, జి. ఆదిలక్ష్మి విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక సత్యనారాయణపురంలో పోరుయాత్ర కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలపై జరుగుతున్న హింసపట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాయన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక మహిళలు, దళితులు, మైనారిటీలపై దాడులు విపరీతమయ్యాయన్నారు. కార్యక్రమంలో ఐద్వా నాయకులు కె.రాజేశ్వరి యన్.కుసుమ, పి .సుజాత, కె.అరుణ, ఎ.అనిత, కె.జ్యోతి ఆర్.తులసమ్మ, డి.మంజుల పాల్గొన్నారు.